క్లుప్తంగా

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


బహుమతులతో విద్యార్థులు

హుజూరాబాద్‌: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఐదో ఇంటర్నేషనల్‌ కరాటే చాంపియన్‌ షిప్‌ పోటీల్లో హుజూరాబాద్‌ విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించినట్లు కరాటే మాస్టర్‌ ఎస్కే జలీల్‌ ఆదివారం తెలిపారు. స్పారింగ్‌ విభాగంలో ఎస్కే సాదుల్లాబాబా, సాయి, కట్టాస్‌ విభాగంలో ఎండీ ఆరీఫ్‌, లతీఫ్‌ బాబా బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హుజూరాబాద్‌ టౌన్‌ సీఐ బొల్లం రమేశ్‌, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహ్మద్‌ ముజాహిద్‌ హుస్సేన్‌, 12వ వార్డు కౌన్సిలర్‌ సదానందం, రెండో వార్డు కౌన్సిలర్‌ యాదగిరి నాయక్‌, న్యూ కాకతీయ ప్రిన్సిపాల్‌ రాజ్‌ కుమార్‌, నాయకులు ఖాలీద్‌హుస్సేన్‌, గోపాల్‌, వెంగళరావు, చందుపట్ల జనార్దన్‌, కొలిపాక సమ్మయ్య, ఉప్పు శ్రీనివాస్‌. సరిపాటి వేణు అభినందించారు.

బీసీ సింహగర్జనకు తరలిన నాయకులు


బస్సులను ప్రారంభిస్తున్న గీకురు రవీందర్‌

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల నుంచి నేతలు, నాయకులు హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన బీసీ సింహగర్జనకు తరలివెళ్లారు. చిగురుమామిడి బస్టాండ్‌ వద్ద జెడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్‌ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో బీసీ సంఘం మండలశాఖ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌ కుమార్‌, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, యూత్‌ అధ్యక్షుడు మోర ప్రవీణ్‌కుమార్‌, సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్‌, చెల్పూరి విష్ణుమాచారి, తోట సతీష్‌, ఆకుల మొగిలి, బరిగెల సదానందం, ముంజ ప్రకాశ్‌ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు ఉన్నారు.

సన్మానం


సన్మానిస్తున్న జడ్పీటీసీ

మానకొండూర్‌: మండలంలోని దేవంపల్లి గ్రామానికి చెందిన బోయిని వెంకటేశ్‌ ఇటీవల ముదిరాజ్‌ మహాసభ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్‌ శాలువాతో వెంకటేశ్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పృథ్వీరాజ్‌, నాయకులు మదు, మురళీ, శంకర్‌, తదితరులున్నారు.

హుజూరాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలి


సమావేశమైన నాయకులు

హుజూరాబాద్‌: హుజూరాబాద్‌ను జిల్లా చేయాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వివిధ పార్టీలు, జేఏసీ నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గతంలో హుజూరాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రాంత ప్రజలు దీక్ష, ఆందోళనలు నిర్వహించారని, అప్పుడున్న కొందరి నాయకుల సహకారం లేకపోవడం వల్ల జిల్లా ఏర్పాటు కాలేదని తెలిపారు. త్వరలో ఎన్నికలు రానున్న తరుణంలో హుజూరాబాద్‌ను పీవీ జిల్లాగా ఏర్పాటుకు రాజకీయ పార్టీలు తమ వైఖరిని తెలపాలని కోరారు. 13 మండలాలతో కూడిన హుజూరాబాద్‌ జిల్లా ఏర్పాటుకు ప్రాంత ప్రజలు ముందుకురావాలని కోరారు. ప్రజల అభీష్టం గుర్తించి రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని, జిల్లా ఏర్పాటు ఉద్యమాలను ఉధృతం చేయడం కోసం త్వరలో రౌండ్‌ టేబుల్‌ సమావేశం ఏర్పాటు చేస్తామని, రాజకీయాలకతీతంగా ప్రాంత వాసులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈశ్వర్‌ రెడ్డి, రత్నం, శ్రీనివాస్‌, శ్రీనివాస్‌ గౌడ్‌, బాబు, సతీష్‌, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో ఎంపిక చేయాలి

రామడుగు: గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభల ద్వారాఎంపిక చేయాలని కాంగ్రెస్‌ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. బీసీ బంధు బీఆర్‌ఎస్‌ నాయకులు చెప్పిన వారికి ఇచ్చినట్లుగా గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను ఎంపిక చేయొద్దని డిమాండ్‌ చేశారు.

గుంతల రోడ్డుతో తంటాలు

- అధ్వానంగా మానకొండూర్‌ – వేగురుపల్లి రహదారి
- ఏళ్లు గడిచినా పూర్తికాని రోడ్డు పనులు
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు


బురదమయంగా రోడ్డు


కంకరపోసిన రోడ్డు


కల్వర్టుపై ఏర్పడిన గుంత

మానకొండూర్‌రూరల్‌ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మానకొండూర్‌–వేగురుపల్లి రోడ్డు 15 కి.మీ వరకు గుంతలమయమైంది. దీంతో శ్రీనివాస్‌ నగర్‌, జగ్గయ్యపల్లి, లింగాపూర్‌, లక్ష్మీపూర్‌, వెల్ది, వేగురుపల్లి, పచ్చునూర్‌, ఊటూర్‌ గ్రామాల రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కల్వర్టుకు గండిపడి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు, వాహనదారులు తంటాలు పడుతున్నారు. మండలం నుంచి 8 కి.మీ వరకు రూ.2కోట్ల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాకపోవడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుమీద కంకర పోసి నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు.

వర్షాకాలంలో ఇక్కట్లు

మండలం నుంచి వేగురుపల్లి వైపు నిత్యం ఆర్టీసీ బస్సు నాలుగు ట్రిప్పులు, ప్రైవేట్‌ వాహనాలు, అధిక లోడ్‌తో వందల కొద్దీ ఇసుక ట్రాక్టర్లు నడుస్తుంటాయి. అడుగుకో గుంతతో ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ఓ వైపు ఇసుక ట్రాక్టర్లతో ఇబ్బంది పడుతుంటే వర్షాకాలంలో గుంతలు, బురదతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. కొద్దిరోజుల కింద జగ్గయ్యపల్లి శివారులో చిన్న కల్వర్టుపై గుంత ఏర్పడి రాకపోకలు బంద్‌ కావడంతో విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ రోడ్డు వెంట రాత్రివేళల్లో కాకుండా పగలు కూడా ప్రయాణించాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. పదేళ్లుగా తారురోడ్డు వేయకపోవడంతో గుంతలరోడ్డుతో మానకొండూర్‌– వేగురుపల్లి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. ప్రభుత్వం స్పందించి లోలెవల్‌ బ్రిడ్జి స్థానంలో హైలెవల్‌ బ్రిడ్జిని నిర్మించి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేస్తున్నారు.

మరమ్మతు చేపట్టాలి



గుంతల రోడ్డువెంట ప్రయాణించాలంటే భయంగా ఉంది. ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ ప్రయాణం చేస్తున్నాం. అధికారులు త్వరగా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి.

– కాల్వ మధు, శ్రీనివాస్‌నగర్‌

హైలెవల్‌ బ్రిడ్జి నిర్మించాలి



రోడ్డుపై ఉన్న చిన్న కల్వర్టు స్థానంలో హైలెవల్‌ బ్రిడ్జి నిర్మించాలి. ఏటా చిన్న బ్రిడ్జితో అవస్థలు పడుతున్నాం. వర్షాకాలంలో కల్వర్టుపై వరదనీరు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

– కె. శ్రీనివాస్‌, లక్ష్మీపూర్‌

పనులు పూర్తిచేస్తాం

మానకొండూర్‌–వేగురుపల్లి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేస్తాం. వర్షాలు పడడంతో రోడ్డువెంట గుంతలు ఏర్పడ్డాయి. కొద్ది దూరం వరకు పనులు పూర్తయ్యాయి. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే రోడ్డు పనులు పూర్తిచేయిస్తాం.

– రాజశేఖర్‌, ఏఈ

హెల్ప్‌లైన్‌ సెంటర్‌ ప్రారంభం

హుజూరాబాద్‌: పద్దెనిమిదేళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని టౌన్‌ సీఐ బొల్లం రమేశ్‌ అన్నారు. ఆదివారం హుజూరాబాద్‌ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో మామిండ్ల వాడలోఓటరు నమోదు, ఓటరు కార్డులో తప్పుల సవరణకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌ సెంటర్‌ను సీఐ ప్రారంభించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఆయుధమని సరైన ప్రభుత్వం ఏర్పాటు దిశగా, హక్కుల సాధనకు ఓటుహక్కు ఉపయోగపడుతుందని తెలిపారు. హుజూరాబాద్‌ ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు అబ్దుల్‌ గఫర్‌, యూత్‌ మాజీ ప్రెసిడెంట్‌ యూసఫ్‌ఖాన్‌, రెండోవార్డు కౌన్సిలర్‌ యాదగిరినాయక్‌, 17వ వార్డు కౌన్సిలర్‌ ఉజ్మా ఇమ్రాన్‌, మైనారిటీ నాయకులు అమ్దుదుల్లాఖాన్‌, హబీబ్‌, ఇమ్రాన్‌ ఖాన్‌, మాజీ కోఆప్షన్‌ మెంబర్‌ ఇమ్రాన్‌, హర్షత్‌, ఇర్ఫాన్‌, సర్వర్‌, అహమ్మద్‌ చౌశ్‌, రఫీక్‌, సాబీర్‌, సమీర్‌, యాసిన్‌ఖాన్‌, అబ్దుల్‌ కరీం, అసోసియేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

చిగురుమామిడి: మండలంలోని గ్రామాల్లో సోమవారం నుంచి 17 వరకు నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి అన్నారు. ఆదివారం చిగురుమామిడిలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో సీపీఐ మండల కౌన్సిల్‌ సమావేశం నిర్వహించారు. కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లితో పాటు పలు గ్రామాల్లో వారోత్సవాలు నిర్వహిస్తామని, కార్యక్రమంలో సీపీఐ జాతీయ కౌన్సిల్‌ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. కౌన్సిల్‌ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి, మండల సహాయకార్యదర్శి చిన్నస్వామి, జిల్లా కౌన్సిల్‌ సభ్యులు సదాశివ, రాజయ్య, ఇల్లందుల రాజయ్య, మండల మాజీ కార్యదర్శి సత్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు అంజవ్వ, గ్రామాల సీపీఐ కార్యదర్శులు జనార్దన్‌, ఉస్మాన్‌పాషా, ఎల్లయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి


పనులు ప్రారంభిస్తున్న కౌశిక్‌రెడ్డి

వీణవంక: రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్‌ నిరంతరం కృషి చేస్తున్నారని, రైతు శ్రేయస్సే ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న పీఏసీఎస్‌ భవనం పనులను కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... ఇప్పటివరకు పీఏసీఎస్‌కు సొంతభవనం లేదని, ఇప్పుడు భవనం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతుల కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని, రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ప్రతీ ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ చైర్మన్‌ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ రేణుకతిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు సాదవరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ నీల కుమార్‌, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, మైనార్టీ సెల్‌ నాయకులు యాసిన్‌ మహ్మద్‌, తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్‌: పట్టణంలోని రజకవాడకు చెందిన కొలిపాక సుధాకర్‌ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. వెంట బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్‌, నాయకులు కొండపాక శ్రీనివాస్‌, కౌన్సిలర్‌ తాళ్లపల్లి శ్రీనివాస్‌, రజక సంఘం నాయకులు, నిమ్మటూరి సాయి కృష్ణ, దరుగుల రాకేష్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు పంజాల శ్రీధర్‌, కొలిపాక నవీన్‌ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా కల్యాణోత్సవం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో ఆదివారం శ్రీవేణుగోపాలస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక హోమం, కల్యాణోత్సవం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్‌ గుండి మానస, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్‌, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నుస్తులాపూర్‌లో పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్‌: మండలంలోని నుస్తులాపూర్‌లో పోచమ్మ తల్లి, నాగదేవత పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సర్పంచ్‌ రావుల రమేష్‌ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతిఇంటి నుంచి మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌, సిరిసిల్ల జెడ్పీ వైస్‌ చైర్మన్‌ సిద్దం వేణు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నుస్తులాపూర్‌లో బోనాల పండుగ సర్పంచ్‌ వైభవంగా నిర్వహించారని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఉపసర్పంచ్‌ శ్రీనివాస్‌ రెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, వంగాల శ్రీనివాస్‌ రెడ్డి, నూనె సురేష్‌, సంజీవరెడ్డి, ఎన్నం బాల్‌ రెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, పడాల రామస్వామి, గట్టయ్య యాదవ్‌, నరసయ్య యాదవ్‌, రమణాచారి, రవీంద్ర చారి, బ్రహ్మచారి, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్‌ రెడ్డి,రమేష్‌, పద్మ, రంజిత్‌, సంపత్‌, అంజయ్య, వార్డు సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

బోనమెత్తిన లక్ష్మీదేవిపల్లి

మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో మూడు రోజులు బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి దేవత విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం గ్రామస్తులందరూ పోచమ్మ బోనాలు నిర్వహించారు. డీజే పాటలు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు నెత్తిన బోనంతో పెద్ద ఎత్తున ఆలయానికి బయలుదేరి అమ్మవారికి బోనం సమర్పించారు. సర్పంచ్‌ పద్మజశ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలందరూ పాడిపంటలు, సుఖసంతోషాలతో ఉండాలని బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహాలు ప్రతిష్ఠించామని తెలిపారు. ఉపసర్పంచ్‌ సురేందర్‌ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు రమణారెడ్డి, కష్టారెడ్డి, అనిల్‌ రెడ్డి చాడ సుధాకర్‌ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, రంగారెడ్డి, యువకులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ

చొప్పదండి: పట్టణంలోని పద్మశాలీ వీవర్స్‌ కాలనీ అభయాంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా దూస శంకరయ్య, గౌరవ అధ్యక్షుడిగా చెట్టిపెల్లి రామయ్య, ఉపాధ్యక్షులుగా దండె మహేశ్‌, చెట్టిపెల్లి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా మారంపెల్లి నాగభూషణం, సహాయ కార్యదర్శిగా కట్ల వేణు, కోశాధికారిగా పెంటి పరమేశ్‌, సలహాదారులుగా రాజయ్య, కొమురయ్య, వేణుగోపాల్‌, గంగరాజు, గౌరయ్య ఎన్నికయ్యారు.


తిమ్మాపూర్‌: పోచమ్మ బోనాలతో పెద్ద ఎత్తున ఆలయానికి తరలివెళ్తున్న మహిళలు, గ్రామస్తులు

ఎంకేఎస్‌ నూతన కమిటీ


ఎన్నికైన నూతన కమిటీ

గంగాధర: మండలంలోని కొండన్నపల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీని ఆదివారం సభ్యులు సమావేశమై ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేండ్ల కిరణ్‌, ఉపాధ్యక్షుడిగా ఉప్పు కనుకయ్య, ప్రధాన కార్యదర్శిగా కుంట శ్రీకాంత్‌, కోశాధికారిగా రేండ్ల అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కుంట మల్లయ్య, పూదరి మల్లయ్య, రాయమల్లు, నర్సయ్య, ఉప్పు లచ్చయ్య, మైదం అంజయ్య, రేండ్ల ఎల్లారెడ్డిని ఎన్నుకున్నారు.

చిగురుమామిడి మండల యాదవ సంఘం కార్యవర్గం


ఎన్నికైన యాదవ సంఘం నాయకులు

చిగురుమామిడి: చిగురుమామిడి మండల యాదవ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. సంఘం కార్యాలయం ఆవరణలో మండలంలోని 17 గ్రామాలకు గాను 16 గ్రామాలకు చెందిన యాదవ సంఘం నాయకులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ముక్కెర సదానందం మండలశాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పోతరవేని కనుకయ్య, చందవేని కుమారస్వామి, సంపత్‌, ప్రధాన కార్యదర్శులుగా పీరాల రవీందర్‌, మర్రి రాజ్‌, కోశాధికారిగా ఆసరి శ్రీనివాస్‌, సహాయ కార్యదర్శులుగా మహేందర్‌, తిరుపతి, పెద్ది వీరయ్యను ఎన్నుకున్నారు. అలాగే ప్రచార కార్యదర్శులుగా అనిల్‌కుమార్‌, చందబోయిన ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య, చీకట్ల కొంరయ్య, మల్లయ్య, చెన్నవేని అనిల్‌, గుంటి ఎల్లయ్యతో పాటు యాదవ సంఘం మండల గౌరవాధ్యక్షుడిగా కత్తుల రమేశ్‌ను సభ్యులు ఎన్నుకున్నారని ఎన్నికల అధికారులు పోతరవేని వెంకటయ్య, కత్తుల రమేష్‌ తెలిపారు.

నూతన కార్యవర్గం

రామడుగు: రామడుగు మండల గల్ఫ్‌ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చిలుముల రమేశ్‌ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఆదివారం జేఏసీ సభ్యులు ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రామడుగు శేఖర్‌, ఉపాధ్యక్షులుగా ఆరెపల్లి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా గజ్జెల నవీన్‌కుమార్‌, సాంస్కృతిక కార్యదర్శిగా కలిగేటి పర్శరాములు, కార్యవర్గ సభ్యులు ఆరెపల్లి ఆంజనేయులు, జట్టుపల్లి శ్రీనివాస్‌, రామడుగు పర్శరాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవిశంకర్‌

రామడుగు: శ్రీఎల్లమ్మతల్లి దీవెనలతో కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేయడమే ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రామడుగు, కొక్కెరకుంట సింగిల్‌ విండో చైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సర్పంచ్‌ పంజాల ప్రమీలజగన్‌మోహన్‌గౌడ్‌, వైస్‌ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్‌గౌడ్‌, కాంగ్రెస్‌ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్యప్రసన్న రెడ్డి, నాయకులు కలిగేటి లక్ష్మణ్‌, పంజాల శ్రీనివాస్‌గౌడ్‌, దాసరి రాజేందర్‌రెడ్డి, గౌడ సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.


రామడుగు: నివాళి అర్పిస్తున్న నాయకులు


జమ్మికుంటలో...


మానకొండూర్‌లో...

చాకలి ఐలమ్మకు నివాళి

చొప్పదండి, హుజూరాబాద్‌, మానకొండూర్‌ నియోజకవర్గాల్లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తొలితరం రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని ఆమె తెగువ మరువలేనిదని, భవిష్యత్‌ తరాలకు ఆదర్శమని కొనియాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేశారని ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రజక, బీసీ, తదితర సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్‌

● క్రీడాకారులకు టీషర్టులు

చొప్పదండి: పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు కత్తూరి మహేశ్‌ ఆదివారం క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు. కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ఏఎంసీ మాజీ చైర్మన్‌ రాజేశం, కొట్టె అశోక్‌, చుప్ప శ్రీనివాస్‌, కళ్యాణపు శ్రీనివాస్‌, చోటు, వరుణ్‌, అజయ్‌, రాకేశ్‌, శ్రీను పాల్గొన్నారు.

● నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

గన్నేరువరం: ఉపాధిహామీ పథకంలో మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 2020–23 వరకు జరిగిన పనులపై సోమవారం మండల పరిషత్‌ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నామని ఎంపీడీవో స్వాతి తెలిపారు. మూడేళ్ల లో మండలంలోని పనులపై గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామసభలు నిర్వహించారు. పూర్తి స్థాయి నివేదిక ప్రజావేదిక ద్వారా వెల్లడించనున్నారు.

● కంప్యూటర్‌ రంగంలో అపార అవకాశాలు

హుజూరాబాద్‌రూరల్‌: కంప్యూటర్‌ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని కిట్స్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ కె. కందుకూరి శంకర్‌ అన్నారు. ఆదివారం మండలంలోని సింగాపూర్‌ గ్రామంలోని కిట్స్‌ ఇంజనీరింగ్‌ కళాశాలలో కంప్యూటర్‌ సైన్స్‌ విభాగం ఆధ్వర్యంలో హ్యాకథాన్‌ కార్యక్రమంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో అంశాలను విద్యార్థులు ప్రతిరోజు సాధన చేయాలన్నారు.

● దరఖాస్తు అందజేత

వీణవంక: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్‌ నుంచి ఈటల రాజేందర్‌, గజ్వేల్‌ నుంచి ఈటల సతీమణి జమునారెడ్డి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. వీణవంక మండల నాయకులు స్వామి, సురేందర్‌రెడ్డి, బాపురావు, విజయ్‌రెడ్డి, దాగు అశోక్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి ద్వారా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం దరఖాస్తులను అందజేశారు.

● అవకాశం కల్పించాలి

హుజూరాబాద్‌: హుజూరాబాద్‌ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజూరాబాద్‌ నియోజకవర్గ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి దరఖాస్తు సమర్పించారు.

● జూపాకలో నా దేశం నా మట్టి

హుజూరాబాద్‌రూరల్‌: మండలంలోని జూపాక గ్రామంలో ఆదివారం నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని బీజేపీ బూత్‌ అధ్యక్షుడు పంజాల రాజేశ్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఇంటింటికి వెళ్లి మట్టి సేకరించారు.

● క్రీడలు స్నేహబంధాన్ని పెంచుతాయి

శంకరపట్నం: మండలంలోని తాడికల్‌లో ఆదివారం సర్పంచ్‌ కప్‌ టగ్‌ ఆఫ్‌ వార్‌ నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ శ్రీనివాస్‌ హాజరై మాట్లాడారు. క్రీడలు స్నేహబంధాన్ని పెంచుతాయన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పులికోట రమేశ్‌, మహిపాల్‌, సుజాతసంపత్‌, బద్రయ్య, రంజిత్‌రావు పాల్గొన్నారు.

● మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

హుజూరాబాద్‌రూరల్‌: మండలంలోని జూపాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన ముంజ రజిత కుటుంబానికి జూపాక సంక్షేమ పాదువు సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పంజాల రాజేష్‌, ప్రధాన కార్యదర్శి రావుల సురేష్‌, ఉపాధ్యక్షుడు జీడీ నవనీత్‌, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.